# భవిష్యత్తుని ముందుగా చూడ్డం సాధ్యమా ?
# అయితే అదెలా సాధ్యం ?

భవిష్యత్తు అంటేనే ఇంకా జరగనిదని అర్ధం. అలాంటి దాన్ని ఇప్పుడే ఎలా చూడగలం ? అసలది సాధ్యమే కాదు కదా ? కానీ సాధ్యమే అని ఎంతో మంది ప్రవక్తలు రుజువు చేసారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, నోస్ట్రడమస్, కీరో, జేన్ డిక్సన్ ఇలా ఎంతో మంది భవిష్యత్తుని ముందుగానే దర్శించి జరగబోయే దాన్ని యథాతథంగా చెప్పగలిగారు. అవన్నీ నిజమవడం మనం కళ్ళారా చూస్తున్నాం.

నోస్ట్రడమస్ వ్రాసిన గ్రంథం "నోస్ట్రడమస్ అండ్ ది మిలీనియమ్"లో మరి కొన్ని వందల సంవత్సరాల తర్వాత జరగబోయే ఎన్నో సంఘటనలని సెంచరీస్ అనే పొయెట్రీ రూపంలో పొందు పరిచాడు. హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఒక నిపుణుల బృందం ఈ విషయం మీద పరిశోధనలు చేసి 1555 నుంచి ఇప్పటి వరకూ అతను చెప్పిన వాటిలో 850 జోస్యాలు నిజమయ్యాయని తేల్చి చెప్పింది.

ఉదాహరణకి నాలుగో సెంచరీలో డబ్బయ్ ఐదో క్వాట్రయిన్‌లో ఇలా వ్రాసి ఉంది.

The great pilot shall be sent for by Royal Mandate,
To leave the fleet, and be preferred to a higher place,
Seven years after he shall be countermanded
A barbarian army shall put Venice to fear

ఈ సంఘటన మన మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కొడుకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గురించి చెప్పబడినది అంటారు. మొదట్లో ఆయన పైలట్‌గా ఉండేవాడన్న సంగతి అందరికీ తెలిసిందే కదా. ఇందిరాగాంధీ మరణానంతరం రాజకీయ పెద్దలు అతన్ని రాజకీయాల్లోకి రమ్మని ఆహ్వానించారు. ఫ్లీట్‌ని వదులుకొని హైయర్ ప్లేస్‌కి వెళ్ళడమంటే పైలట్ ఉద్యోగం వదులుకొని ప్రధానమంత్రి పదవి కోసం వెళ్ళడమన్న మాట. రాజీవ్ గాంధీ భారత ప్రధాన మంత్రిగా 1984లో ప్రమాణ స్వీకారం చేసారు.

ఆ తర్వాత ఏడేళ్ళకి అంటే 1991లో ఎల్.టి.టి.ఇ. సూయిసైడల్ స్క్వాడ్ మూలంగా అతను హత్యకి గురి అయ్యాడు. బార్బేరియన్ ఆర్మీ అని నోస్ట్రడమస్ అన్నది ఎల్.టి.టి.ఇ. గురించే అని చాలామంది అభిప్రాయం. వెనిస్ అన్న పదానికి ఇక్కడ ఎంతో ప్రముఖ్యత ఉందంటారు. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఇటలీ వనిత అయిన సోనియా గాంధీని పెళ్ళి చేసుకున్నారు. వెనిస్ ఇటలీ నగరం కదా.

నోస్ట్రడమస్ చెప్పిన అనేక అద్భుతమైన సంఘటనల్లో ఇదొకటి మాత్రమే. అయితే ఆయన భవిష్యత్తులోకి ఎలా చూడ గలిగారు ? అదెలా సంభవం ?

ఈ క్లిష్టమైన ప్రశ్నని ఆధారంగా చేసుకుని నేనొక నవల వ్రాసాను. ప్రస్తుతం అది ఆంధ్రభూమి వీక్లీలో నడుస్తోంది. మరో రెండు వారాల్లో ముగియ బోతోంది.

పై ప్రశ్నకి సైంటిఫిక్ రీజనింగ్ ఆ నవలలో ఇచ్చాను. ఆ నవలకి పోటీలో మూడవ బహుమతి వచ్చింది. నేనిచ్చిన రీజనింగ్ ఆంధ్రభూమి వీక్లీలో ఈ వారం ఎపిసోడ్‌లో ప్రచురితమైంది కాబట్టి ఇప్పట్లో దాన్ని నేను ఇక్కడ వ్రాయడం సమంజసం కాదు. ఆ రీజనింగ్ ఎంత వరకూ సమర్ధనీయమో మీలో ఎవరైనా ఆ వీక్లీ చదివి నాకు తెలియ జేస్తారు కదూ ?

**27 నవంబర్ 2008 ఆంధ్రభూమి వీక్లీ. ఆశిన్ ముఖచిత్రం. (పేజి. 27). సీరియల్ పేరు 'రేపు — ది ఫ్యూచర్' రచయిత – పసుపులేటి తాతారావు.**

నా మెయిల్ ఐ.డి.  tataraopasupuleti@yahoo.co.in

**మీ**
**పసుపులేటి తాతారావు**